


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

మంగళవారం 10 జూన్ 2025

పేజీలు - 09


## ఉన్నత విద్యతోనే..

# ఉజ్వల భవిష్యత్తు

### సైనింగ్ స్టార్ - 2025 అవార్డులు

### 266 మందికి రూ.53,20 లక్షలు విడుదల

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్.చెరుకూరి




కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న షైనింగ్ స్టార్స్-2025 అవార్డులు విద్యార్థుల ఉన్నత చదువులు, ఉజ్వల భవిష్యత్తుకు ప్రోత్సాహాన్ని అందిస్తాయని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. సోమవారం కడపలోని మాధవి కన్వెన్షన్ హాలులో 2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్-2025 పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రూ 20 వేల నగదు బహుమతి, సత్కారం చేసే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జేసీ అదితిసింగ్, ఎమ్మెల్సీలు ఎం.వి. రామచంద్రారెడ్డి, బి.రాంగోపాల్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ కో.అపరేటివ్ సొసైటీ (డీసీఎంఎస్) చైర్మన్ జయప్రకాష్‌లు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థుల అభ్యసనం, కృషి, పట్టుదల ఆశయాలకు ఈ రోజు రెక్కలు వచ్చిన రోజు అని అభివర్ణించారు. ప్రపంచంలో ప్రతి ఒక్కరికీ ఒక్కో ప్రతిభ ఉందని, ఆశయం ఏదైనా కావచ్చుని, ఆ రంగంలో నిష్ణాతులుగా ఎదిగి ప్రపంచ చరిత్రలో మన ..మిగతా 2పేజీలో

**కాంగ్రెస్ పార్టీలో గ్రూపిజానికి తావు లేదు** 5లో

## అధిష్టానం పరీక్షలో..

# పాస్!



- జిల్లా ఎమ్మెల్యేల పనితీరుపై సర్వే
- ఇరువురికి 70 శాతం.. మిగిలిన వారికి 40 శాతం
- ఆరోపణలు.. విమర్శలు..
- పార్టీ శ్రేణుల నుంచి భిన్నాభిప్రాయం
- 12 అంశాలపై అధిష్టానం ఆరా
- ప్రజల్లో మరింత నమ్మకాన్ని పొందాలి : అధినేత బాబు

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఈనెల 12తో ఏడాది కాలం పూర్తవుతుంది. ఈ నిర్దిష్ట కాల వ్యవధిలో ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై ప్రజల సంతృప్తి, ఎమ్మెల్యేల పనితీరుపై ప్రభుత్వం సర్వే నిర్వహించింది. ప్రధానంగా తెలుగుదేశం అధిష్టానం తమ పార్టీ ఎమ్మెల్యేలపై ఐవీఆర్ఎస్ సర్వే నిర్వహించింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరుల నుంచి అభిప్రాయాలు సేకరించింది. ఎమ్మెల్యే పనితీరు బాగుందా? బాగోలేదా? పరువాలేదా? అనే ప్రశ్నతో పాటు ఎమ్మెల్యేపై మీ అభిప్రాయాన్ని తెలపండి అని ఆపార్టీ అధిష్టానం కోరింది. గత మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ సర్వే నిర్వహించారు. కడప జిల్లాలోని నలుగురు టీడీపీ ఎమ్మెల్యేపై ఈ అభిప్రాయ సేకరణ జరిగింది. విశ్వసనీయ సమాచారం మేరకు ఇందులో ఇరువురు ఎమ్మెల్యేల పనితీరు బాగుంది అనే అభిప్రాయం వ్యక్తం కాగా, మరో ఇరువురి పనితీరు పరువాలేదు అనే సమాదానం ఎక్కువగా వినిపించినట్లు తెలుస్తోంది. ఈ సర్వే ఆధారంగా అధిష్టానం నుంచి ఇరువురు ఎమ్మెల్యేలకు నూటికి 65 నుంచి 70 శాతం మార్కులు పడగా, ఇరువురు మాత్రం 35- 40 మార్కులతో పాసైనట్లు సమాచారం.

> సొంత పార్టీ కార్యకర్తల కంటే ప్రత్యర్థి పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తున్నారని, మట్టి, ఇసుక అక్రమ రవాణలో అనుచరులను అదుపు చేయడం లేదనే ఆరోపణలు ఎమ్మెల్యేలపై వినిపిస్తోంది. దీనిపై జాగ్రత్తగా వ్యవహరించాలని అధినేత చంద్రబాబు సైతం ఇరువురు ఎమ్మెల్యేలను హెచ్చరించినట్లు సమాచారం. వీరు ప్రజల్లో మరింత నమ్మకాన్ని సాధించాలని అధిష్టానం భావిస్తోంది.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌లు పాలనా వ్యవహారాలపై నిబద్దత, నిజాయితీతో వ్యవహరిస్తూ రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నారు. ఏడాది క్రితం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రాన్ని పునర్‌నిర్మించే పనిలో ఇరువురు బిజీగా ఉన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా అదే బాటలో నడవాలని చెబుతున్నారు. ఇసుక, మద్యం, భూకబ్జాలు వంటివాటి జోలికి వెళ్ళకుండా నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. నాటి నుంచి ఎమ్మెల్యేలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి క్షేత్రస్థాయి నుంచి నివేదికలు తెప్పించుకుంటూ ఎమ్మెల్యేలు మిగతా 2పేజీలో

## ఫిర్యాదుదారులకు

# చట్టపరిధిలో న్యాయం

### జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్

కడప క్రైమ్ - మేజర్‌న్యూస్

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదు దారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ( పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ. జిల్లా నలు మూలల నుండి విచ్చేసిన ప్రజలతో ఎస్పీ గారు ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై ..మిగతా 2పేజీలో




## అర్జీదారులకు....

# నాణ్యమైన పరిష్కారం

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్: ప్రజాసమస్యల పరి ష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందిం చాలని జాయింట్ కలెక్టర్ అది తి సింగ్ అన్ని శాఖల అధికా రులను ఆదేశించారు. సోమ వారం సభభవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరి ష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్)లో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..మిగతా 4పేజీలో



## విధ్యార్థులకు ప్రతిభా అవార్డు ప్రధానం

**విధ్యార్థులకు రూ.20 వేల చెక్కు, ప్రశంస పత్రం**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రతిభా అవార్డు దక్కింది. పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విధ్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డులు ప్రకటించింది. సోమవారం కడప నగరంలోని మాధవి కన్వేషన్ హాలులో జరిగిన ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పూనేటి తేజేష్, పడమటింటి కేశవానందు లకు రూ. 20 వేలు చెక్కు, ప్రశంస పత్రాలు, మెడల్స్ ను ప్రధానం చేశారు. జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డీఇఓ షంషుద్దీన్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవి రామ చంద్రారెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి పాల్గొన్నారు.

## రైతులకు 40శాతం సబ్సిడీతో వేరుశనగ, కంది విత్తనాలు మంజూరు

**లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్**

**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని అన్ని సచివాలయాలవ్యాప్తంగా ఖరీఫ్ 2025 లో వేరుశనగ మరియు కంది సాగు చేసే రైతులకు 40 శాతం సబ్సిడీతో విత్తనాలకు రిజిస్ట్రేషన్లు సంబంధిత రైతు సేవా కేంద్రంలో చేసుకోవాలని లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశెనగ 270 క్వింటాలు,కందులు15 క్వింటాలు మంజూరు కాగా వేరుశనగ విత్తనాలు ఒక కేజీ పూర్తి ధర కేజీ 93 రూపాయలు, కాగా అందులో సబ్సిడీ 37.20 రూపాయలు ఫోను రైతువాట ఒక కేజీకి 55.80 రూపాయలు కట్టవలసి ఉంటుంది. అనగా 30 కేజీల బస్తా పూర్తి ధర 2790 రూపాయలు కాగా అందులో 1116 రూపాయలు సబ్సిడీ పోను రైతు ఒక బస్తాకు 1674 కట్టవలసి ఉంటుంది.అలాగే కందులు పూర్తి ధర ఒక కేజీకి 109.5 రూపాయలు కాగా అందులో సబ్సిడీ 32.85 రూపాయలు ఫోను రైతు ఒక కేజీకి ? 76.65 కట్టవలసి ఉంటుంది. కందులు నాలుగు కేజీల ప్యాకెట్ సబ్సిడీ పోను 306.6 రూపాయలు రైతు కట్టవలసి ఉంటుంది. వేరుశనగ, కంది పంటలు సాగుచేసే రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని సంబంధిత రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్లు చేసుకోనీ విత్తనాలు పొందాలని లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్ తెలిపారు.

## ఫిర్యాదుదారులకు చట్టపరిధిలో న్యాయం

(మొదటి పేజీ తరువాయి)

అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు పోలీసు సిబ్బంది ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. ప్రకాష్ బాబు, డి.టి.సి డీఎస్పీ అబ్దుల్ కరీం, తదితరులు పాల్గొన్నారు

## పుల్లారెడ్డి పల్లే యస్సీ కాలనిలో త్రాగునీటి చేతి పంపు ఏర్పాటు చేసిన బ్యాక్ లార్డ్ సంస్థ



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని పుల్లారెడ్డి పల్లె గ్రామ ఎస్సీ కాలనీలో బ్యాగ్ లార్డ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు దాహం తీర్చేందుకు చేతిపంపు బోరింగ్‌ను ఏర్పాటు చేసి నీటి సమస్యను పరిష్కరించిన బ్యాక్ లార్డ్ సంస్థ ప్రతినిధులు తుడుము యాగప్పకు పుల్లారెడ్డి పల్లె గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు వాతావరణం గ్రామ ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఎంతో ఆసక్తితో దళితుల పట్ల దయ చూపించడం జరిగిందని గ్రామస్తు లు యువకులు ప్రజలు బ్యాగ్ లార్డ్ సంస్థకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# అధిష్టానం పరీక్షలో.. పాస్!

(మొదటి పేజీ తరువాయి)

దారి తప్పకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అవసరమైన సందర్భంలో నేతలను హెచ్చరిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఈనెల 12తో ఏడాది పాలన పూర్తవుతుంది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ పనితీరు, ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాల అమలుపై ప్రజల సంతృప్తి స్థాయితో ఎమ్మెల్యేల పనితీరుపై ప్రత్యేకంగా సర్వేలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ పరంగా అధిష్టానం కూడా ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేలు చేసి ప్రత్యేక నివేదికలు తెప్పించుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు మూడు రోజులుగా ఐవీఆర్ఎస్ సర్వేలు జరిగాయి. వీటన్నింటిని క్రోడికరించి ఎమ్మెల్యేలకు పాస్ మార్కులు వచ్చాయా లేదా అనే విషయాన్ని ఆ పార్టీ అధిష్టానం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ముందుంచినట్లు సమాచారం. దీనిపైన స్పందించే ముఖ్యమంత్రి ఇటీవల కొంత మంది నూతన ఎమ్మెల్యేలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్టీలో ప్రతి ఒక్కరి పనితీరుపై సర్వేలు చేయిస్తున్నా... ప్రతి సమాచారాన్ని తెప్పించుకుంటున్నా. బాగా పనిచేసిన వారికి ప్రోత్సాహం. పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటాను.. అంటూ స్పష్టం చేశారు. కడప జిల్లాకు సంబంధించి కడపలో ఆర్.మాధవీరెడ్డి, కమలాపురంలో పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, మైదుకూరులో పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దుటూరులో నంద్యాల వరదరాజుల రెడ్డి టీడీపీ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. వీరి నలుగురిపై పలు కోణాల్లో సర్వే జరిగింది. ఇసుక, మద్యం, భూకబ్జాల్లో ఎమ్మెల్యేలు, వారి కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందా? అనే అంశంపై లోతైన విచారణ జరిగినట్లు తెలుస్తోంది. అదే విధంగా ప్రజలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉన్నారా?, ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజలు, పార్టీ కార్యకర్తలు సంతృప్తిగా ఉన్నారా?, నమ్మకాన్ని పొందగలుగుతున్నారా.. అనే అంశంపై కూడా ఆరా తీశారు. ప్రభుత్వ పథకాలను ఏ మేరకు ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు?, నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారా?, పార్టీ క్షేత్రస్థాయి అభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు.. కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారా..వంటి 12 రకాల అంశాలపై సర్వే పూర్తి చేశారు. ఈ సర్వేలో కడప జిల్లాకు సంబంధించిన నలుగురు ఎమ్మెల్యేలు పాస్‌తో గట్టెక్కినప్పటికీ అధిష్టానం తీసుకున్న ప్రామాణికం ప్రకారం ఇరువురు ఎమ్మెల్యేలు మాత్రమే 70 శాతం సాధించినట్లు తెలుస్తోంది. వీరు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును పర్యవేక్షిస్తున్నారు. అభివృద్ధి కార్యక్రమాలపై అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. గత ఆరునెలలకు ఇప్పటికీ వీరి పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించినట్లు టీడీపీ అధిష్టానం సైతం అంగీకరిస్తోంది. అయితే ఎంత నిబద్ధతతో పనిచేసినా నేతల మధ్య నెలకొన్న గ్రూపు రాజకీయాల కారణంగా కొన్ని ఆరోపణలు, విమర్శలు తప్పవు. సొంత పార్టీ కార్యకర్తల కంటే ప్రత్యర్థి పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తున్నారని, మట్టి, ఇసుక అక్రమ రవాణలో అనుచరులను అదుపు చేయడం లేదనే ఆరోపణలు ఈ ఇరువురు ఎమ్మెల్యేలపై వినిపిస్తోంది. దీనిపై జాగ్రత్తగా వ్యవహరించాలని అధినేత చంద్రబాబు సైతం ఇరువురు ఎమ్మెల్యేలను హెచ్చరించినట్లు సమాచారం. ఇక మిగిలిన ఇరువురు మాత్రం 40 శాతంతో ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడం, తమ వద్దకు వచ్చే ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండటంతో వీరు ఆయా నియోజక వర్గాల్లో ప్రత్యేక గుర్తింపు పొందారు. అయితే వీరు మరింత దూకుడు పెంచాలని, వ్యక్తిగత వ్యవహారాలు ఎలా ఉన్నా ప్రజలకు మరింత చేరువ కావాలనే వాదన బలంగా వినిపిస్తోంది. ఒక ఎమ్మెల్యే తన బిజినెస్‌పైనే ఎక్కువగా దృష్టిసారించడంతో నియోజక వర్గంలో సమస్యలు తలెత్తుతున్నాయని తెలుస్తోంది. వీరు ప్రజల్లో మరింత నమ్మకాన్ని సాధించాలని అధిష్టానం భావిస్తోంది.

# ఉన్నత విద్యతోనే.. ఉజ్వల భవిష్యత్తు







(మొదటి పేజీ తరువాయి)

పేరు లిఖించబడాలి అన్న ఆశయంతో.. ముందుకు సాగాలన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం కష్టం కాదని, లక్ష్యాన్ని చేరుకోవడంలో ప్రణాళిక ప్రకారం, దృఢ సంకల్పంతో అడుగులేయలన్నారు. మనం ఎప్పుడూ నిత్య విద్యార్థిని అనే భావనతో ముందుకు సాగాలన్నారు. మన ఇంటి కోసం, మన సొంతం కోసమే కాకుండా.. మనతో పాటు సమాజం కోసం కూడా పాటుపడుతూ.. దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలన్నారు. మనతో పాటు మన ఇల్లు, మన గ్రామం, మన జిల్లా అనే దృక్పథంతో నడవాలన్నారు. ఈ రోజు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆలోచించి.. పిల్లలో ప్రతిభను వెలికి తీయాలి, వాళ్లని ప్రోత్సహించాలి, వెన్ను తట్టి లేపాలన్ని సదుద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని చెప్పారు. సమాజంలో నేడు ఎంతో పోటీ ఉందని, పిల్లల్లో కూడా ఒక్కొక్కరిలో ఒక్కొక్క రకమైన ప్రతిభ దాగి వుంటుందన్నారు. పిల్లల్లో ఉన్న ప్రతిభను తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల అభీష్టాన్ని గుర్తెరిగి, వారిలోని నైపుణ్యాలను వెన్ను తట్టి లేపి ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు కూడా ఏ రంగంలో తమకు ఆసక్తి ఉందో ఆ రంగంలో లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను అందుకోవడానికి కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మనం ఎదుగుతూనే మన సమాజంలో తోటి వారి ఎదుగుదలను కూడా ఆకాంక్షించే.. మనస్తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. సమాజంలో ఇంకనూ అభివృద్ధి చెందాల్సిన వారు ఎంతో మంది ఉన్నారని, వారి బంగారు భవిష్యత్తుకు సహకారం అందించాలన్నారు. జిల్లాలో 10వ తరగతి, 12వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి షైనింగ్ స్టార్స్ గా అత్యుత్తమ ప్రతిభ కలిగిన విద్యార్థులుగా అవార్డులు అందుకున్న వారు.. భవిష్యత్తులో ఉన్నత విదులతో పాటు, అత్యున్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశలను, కలలను సఫలీకృతం చేస్తున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. రాష్ట్ర.ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ షైనింగ్ స్టార్స్ అవార్డులను అమలు చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా వారి విద్యకు ఆర్థిక చేయూతను ఇవ్వడం అభినందనీయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య విధానంలో సమూలమైన మార్పులతో విద్యాభివృద్ధికి దోహదపడుతోందన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ షైనింగ్ స్టార్-2025 ప్రోత్సాహక కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడం జరుగుతోందన్నారు. వినూత్న ఆలోచనలకు చక్కటి వేదిక మనిషి మేథస్సు అని మనిషిగా ఆ మెథను మనం కలిగి ఉన్నామంటే ఎంతో అదృష్టవంతులం అని గుర్తు చేశారు. చుట్టూ ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఆత్మ విశ్వాసంతో లక్ష్యం వైపు ఆడుగేస్తే లక్ష్యం చేరుకోవడం కష్టం కాదని తెలిపారు. తప్పిదాల నుండి ఎదురయ్యే అనుభవాలే చక్కటి గుణపాఠాలు నేర్పుతాయన్నారు. సమాజంలో పిల్లల భవిష్యత్తుకు కేవలం తల్లిదండ్రులు మాత్రమే కా కుండా చుట్టుపక్కల వారు కూడా సహకారం అందించాలని కోరారు. జేసీ అదితి సింగ్ మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న అత్యుత్తమ ప్రతిభను గుర్తించి వారిని వెన్ను తట్టి ప్రోత్సహించేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి, అలాగే విద్యాశాఖ మంత్రిలు షైనింగ్ స్టార్స్ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమన్నారు. ఇంటర్మీడియట్ ఆర్జేడీ ఎ. శ్రీనివాసులు, ఆర్ఐఓ వెంకట సుబ్బయ్య, డీఈఓ శంశుద్దిన్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు విద్యార్థుల మనస్సును అర్థం చేసుకోవాలన్నారు. మీ లక్ష్యాలను వారిపై రుద్దకుండా వారి యొక్క లక్ష్యాలను సాదించడంలో తోడ్పాటును అందించాలన్నారు.

**షైనింగ్ స్టార్ - 2025 అవార్డులు ప్రధానం...**

అనంతరం వైఎస్ఆర్ కడప జిల్లాలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 266 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 20వేలు చొప్పున మంజూరైన రూ. 53,20,000 ల మెగా చెక్కును జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అతిధులతో కలిసి విద్యాశాఖ అధికారులు, విద్యాలకు అందజేశారు. అనంతరం ప్రశంసా పత్రాలు, మెడల్ లను జిల్లా కలెక్టర్, ముఖ్య అతిధుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల లెక్చరర్లు, ఉపాధ్యాయులు, ఎంఈఓలు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ప్రతిభ అవార్డు తీసుకున్న పి. జితేంద్ర, బుక్కే లలిత



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్ స్టార్ అవార్డులను సోమవారంకడపలో జరిగిన కార్యక్రమంలో దువ్వూరు మండలంలోని గుడిపాడు గ్రామం శంకరాచార్య హై స్కూల్ కు చెందిన విద్యార్థి గుడిపాడు గ్రామానికి చెందిన కూలి పని చేసుకునే పిచ్చోళ్ళ సురేష్ కుమారుడు పి. జితేంద్ర, అలాగే దువ్వూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నకు చెందిన విద్యార్థిని నీలాపురం పంచాయతీలోని సుగాల్ తాండాకు చెందిన కూలి పని చేసుకునే బుక్ సోమ్లా నాయక్ కుమార్తె బుక్కే లలిత లకు జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్,ఎస్పీ హర్షవర్ధన్ రాజు ల చేతుల మీదుగా షైనింగ్ స్టార్ అవార్డ్స్ తోపాటు 20000 చెక్కు తీసుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో శంకరాచార్య హై స్కూల్ కరస్పాండెంట్ ములే రామ మోహన్ రెడ్డి, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# నేల సమతుల్యాన్ని కాపాడాలి

## కృషి విజ్ఞాన కేంద్రం డాక్టర్ వీరయ్య

వల్లూరు, మేజర్‌న్యూస్ : వరి పంట సాగు చేసే రైతులు నేల సమతుల్యను కాపాడేలా ముందుగా పచ్చి రొట్టె పైర్లను సాగు చేయాలని కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు సమన్వయకర్త డాక్టర్ ఏ. వీరయ్య అన్నారు సోమవారం మండల పరిధిలోని తప్పెట్ల పెద్ద లేబాక గ్రామాల్లో వికపిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా రైతుల ఉద్దేశించి డాక్టర్ వీరయ్య మాట్లాడుతూ జీవన ఎరువుల వినియోగం సేంద్రియఎరువులు వాడకం వల్ల నేల భౌతిక స్థితిగతులను మెరుగుపడడమే కాకుండా మొక్కకుకావలసిన పోషకాలు అందుతాయి అన్నారు సమగ్ర యాజమాన్య పద్ధతులను తెలియజేశారు.నూనె గింజల పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ కదిరివేల్ మాట్లాడుతూ రైతులకు నూతన సాంకేతికత ప్రభుత్వ పథకాలపై సమాచారం అందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు పంట సాగులో మేలైన రకాలు యాజమాన్యం పద్ధతులను తెలియజేశారు డాక్టర్ కె.సాయి మహేశ్వరి మాట్లాడుతూ పంట సాగు చేసేటప్పుడు విత్తన శుద్ధి తప్పకుండా చేయాలన్నారు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చును అన్నారు మండల వ్యవసాయ అధికారి సాయి జ్యోతి మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ రంగానికి అందిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను తెలియజేశారు పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ రైతు నమోదు తదితర వివరాలను తెలిపారు. పశు



విజ్ఞానం శాస్త్రవేత్త డాక్టర్ సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మేలైన పశుగ్రాసాల పెంపకం పోషక యాజమాన్యం గొర్రెల మేకలపెంపకం వివరాలను తెలియజేశారు. గిరీష్ కుమార్ మాట్లాడుతూ భూసార పరీక్ష యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు మట్టి నమూనా సేకరణ పద్ధతులను వివరించారు రైతు శిక్షణ కేంద్రం ఏవో శైలజ మాట్లాడుతూ పకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలన్నారు పశువైద్యాధికారి మాధవరెడ్డి మాట్లాడుతూ పశు విభాగానికి సంబంధించిన జాతీయ పథకాలు సకాలంలో పశువులకుటీకాలు వేయించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామీణ వ్యవసాయ అధికారి నిహారిక పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## బ్రౌన్ గ్రంథాలయానికి రాచపాళెం చంద్రశేఖర రెడ్డి 1200 పుస్తకాల బహూకరణ

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** అనంతపురం పట్టణానికి చెందిన ప్రసిద్ధ సాహిత్య విమర్శకులు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సలహామండలి సభ్యులు ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి 1200 పుస్తకాలను సోమవారం ఎల్.ఐ.సి. కాలనీలోని తమ నివాసగృహంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం గ్రంథాలయ సహాయకులు జి.హరిభూషణరావు, సిబ్బంది సి.నీలకంఠేశ్వర్, బి.హరికృష్ణలకు అందజేశారు. ఈ సందర్భంగా సంచాలకులు ఆచార్య జి.పార్వతి మాట్లాడుతూ యోగి వేమన విశ్వవిద్యాలయంలో తెలుగు ఆచార్యులుగా, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం బాధ్యులుగా పనిచేసిన ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి గతంలో కూడా కొన్ని వందల పుస్తకాలను బ్రౌన్ గ్రంథాలయానికి బహూకరించారన్నారు. ప్రస్తుతం ఆచార్య రాచపాళెం బహూకరించిన అమూల్యమైన గ్రంథాల్లో సిద్ధాంతవ్యాసాల సంపుటాలు, 'చిందోళ్ల చరిత్ర–సంస్కృతి–సాహిత్యం','ముళ్లపూడి వెంకటరమణ రచనలు–సమగ్ర పరిశీలన', 'స్మరనారాయణీయం', 'గుమ్మి', 'తిరుమల చరిత్ర', 'అండమాను జైలు – ముస్లిం స్వాతంత్ర్య సమరయోధులు', 'పాల్కురికి సోమనాథుని కృతులు–%పరిశీలన', 'ఎరుకల సంస్కృతి భాషా సాహిత్యాలు', 'రావిశాస్త్రి రచనలు–% సమగ్ర పరిశీలన', 'గుంటూరుసీమ సాహిత్య చరిత్ర', 'తాళ్లపాక కవుల పదకవితలు, భాష ప్రయోగ విశేషాలు', కూనలమ్మ పదాలు, మరికొన్ని కథ,నవల,కవితా సంపుటాలు ఉన్నాయన్నారు. గ్రంథాలయానికి పుస్తకాలను బహూకరించిన ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డిని యోగి వేమన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ వైస్‌ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు, ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పుత్తా పద్మ అభినందించారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా.చింతకుంట శివారెడ్డి, డా.భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేశ్‌రావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకటరమణ, ఎం.మౌనిక, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## 38 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండల కేంద్రమైన కలసపాడులో జడ్పీ హైస్కూల్లో 38 ఏళ్ల తర్వాత 1986–87 బ్యాచ్ కి చెందిన పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ కలయిక హెచ్ఎం రమణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి అలనాటి విద్యార్థులు హాజరై తమ మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఆనాటి మధురస్మృతులు మరువలేనివని ఈ సందర్భంగా పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వివిధ ప్రాంతాల్లో, వివిధ హోదాల్లో ఉంటూ చాలా కాలం తర్వాత ఒక చోటికి చేరి తమ అభిప్రాయాలను పంచుకోవడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఈ సందర్భంగా తమ ఉన్నతికి తోడ్పడిన అలనాటి గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు పుల్లారెడ్డి,సిద్దయ్య, శ్రీరాములు,ఏసుదాస్ ఆర్గనైజర్స్ రత్న ప్రభాకర్ (చిట్టిబాబు), వెంకటేశ్వర్లు, నారాయణ,మస్తాన్, క్రిష్ణవేణి,సునీత, శ్రీదేవి, ఎలిజబెత్ పూర్వ విద్యార్థులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల భర్తీ పై ఏపి ఫార్మసీ సంక్షేమ సంఘం హర్షం

కడప టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ లో కాంటాక్ట్ పై మెడికల్ ఆఫీసర్ 560.స్టాఫ్ నర్స్ 1120.ల్యాబ్ టెక్నీషియన్ 560.ఫార్మసిస్ట్ 560.శానిటరీ అటెండెంట్ ఇది మాత్రం అవుట్ షోర్సింగ్ ద్వారా 560 వదలడం పట్ల ఏపి ఫార్మసి సంక్షేమ సంఘం ఛైర్మన్ మద్దెల సురేష్ బాబు,స్టేట్ ప్రెసిడెంట్ నుక్కా నరేష్ లు హర్షం వ్యక్తం చేశారు.సోమవారం ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అయితే రాజకియం చేయకుండా మెరిట్ ఆధారంగా ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు.ఎలాంటి రాజకీయాలకు తావివ్వకూడదని,మంత్రి కి పత్రికా ముఖంగా విన్నవించారు. అలాగే ఐ టి, విద్యాశాఖ మంత్రి లోకేష్ కు ఎలక్షన్ ముందు కలిసి ప్రతి ఫార్మసిస్ట్ కు సబ్సిడీతో కూసిన రుణాలివ్వాలని ఫార్మసీ బృందంతో కలసి కోరినప్పుడు. మా కోరికను మన్నించి ఆరు నెలలకే ఎన్. టి. ఆర్. జనరిక్ మెడికల్ స్టోర్ లకు ఎనిమిది లక్షలు ప్రకటించి అందులో నాలుగు లక్షలు సబ్సిడీ ప్రకటించి ఫార్మసిస్ట్ వ్యవస్థకు మార్గదర్శి అయ్యారని కొనియాడారు .అలాగే చాలామంది రిజిస్ట్రేషన్ లు 12వేలు పెండింగులో ఉన్నాయని తెలిపారు .వాటిని నివృత్తి చేయాలంటే ఫార్మసీ యాక్ట్ 1948 సెక్షన్ 19 ప్రకారం ఎలక్షన్స్ ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి జరపాలని కానీ రాష్టం విడిపోయిన తర్వాత నుండి దాదాపు 13 సంవత్సరాలు ఎలక్షన్స్ జరపక పెండింగులో వున్న రెన్నువల్స్ ఆగిపోయాయని అన్నారు.అవి రెన్నువల్ కావాలంటే రిజిస్టర్ ఎలక్షన్లో గెలిసిన ప్రెసిడెంట్ ఇద్దరు కలిసి నిర్ణయం తీసుకోవాలిని తెలియజేశారు. ఈ ఎలక్షన్ త్వరగా జరిగేలా చూడాలని సి. ఏం.చంద్రబాబు నాయుడు ను పత్రిక ముఖంగా విన్నవించడం జరుగుతుందని అన్నారు. అలాగే ఎన్.టీ.ఆర్ జనరిక్ మెడికల్ స్టోర్స్ త్వరలో ఇంటర్వ్యూ జరిపి ఓపెన్ చేసుకునేలా ఆర్డర్స్ పంపాలని కోరుకొంటున్నామన్నారు.ఫార్మసీ యాక్ట్ 1948 ఏర్పటి 75 సంవత్సరాలవుతున్న ఇంతవరకు పూర్తిగా అమలుకాలేదని ఆవేదన వ్యక్తపరుస్తూ, ఫార్మసీ యాక్ట్ 1948 సెక్షన్ 42,డ్రగ్ అండ్ కాస్మెటిక్ యాక్ట్ 1945 సెక్షన్ 65 ప్రకారం ప్రతి మెడికల్ స్టోర్లో ఫార్మసిస్ట్ ఉండేలా చూడాలని 75 సంవత్సరాల నుండి పోరాడుతున్న ఇంతవరకు అమలుకాకపోవడం శోచనీయంసమైందని.. ఎన్ని లెటర్స్ పెట్టిన చెత్తకుప్పకే పరిమితమౌతున్నాయని ఆవేదన వ్యక్తపరచారు. ఈ కార్యక్రమం లో ఫార్మసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ సత్యవాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ జ్యోతి, జనరల్ సెక్రటరీ హేమంత్, మీడియా కోఆర్డినేటర్



రాధాకృష్ణ, ట్రెజరర్ రసూల్ కడప డిస్ట్రిక్ట్ నాయకులు ఉమామహేశ్వర్ రావు, బాలకృష్ణ,చలపతి, పాల్గొన్నారు

## యోగ ద్వారా సంపూర్ణ ఆరోగ్యం

### సర్పంచ్ యనమల సుధాకర్




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** యోగా ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ పేర్కొన్నారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యోగాంధ్ర 2025 ప్రచారంలో భాగంగా పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి రవి శంకర్ రెడ్డి, సచివాల సిబ్బంది మరియు పంచాయతీ సిబ్బంది లు పోరుమామిళ్ల పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ యోగా ద్వారా మానసిక, శారీరక రుగ్మతులను పోగొట్టుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారని పేర్కొన్నారు.

## పల్లకి సేవలో శ్రీ వీరభద్రస్వామి



**చాపాడు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని అల్లాడుపల్లి శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి వారికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా రంగు రంగుల పూలు, పట్టు వస్త్రాలు,బంగారు ఆభరణాలతో అందంగా అలంకరించి భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు. అలాగే ఉత్సవ మూర్తులకు కూడా అభిశేకాలు, పూజలు నిర్వ హించారు. అనంతరం పల్లకిలో స్వామి వారిని ఘనంగా ఊరేగింపు నిర్వ హించారు.ఈ ఉత్సవ కార్యక్రమంలో స్థానిక భక్తులే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాల వారు పాల్గొన్నారు.అనంతరం శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి అన్నదాన సత్రంలో భక్తులకు అన్నధాన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ ఛైర్మెన్ పెరుగు వీరనారాయణ యాదవ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం

**అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు**

**జాయింట్ కలెక్టర్ అదితి సింగ్**

ఫిర్యాదుదారుల విజ్ఞప్తుల ను సంబంధిత అధికారులుక్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వ యంగా అధికారినే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరిం చాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని పరి శీలిస్తే చింతకొమ్మదిన్నె మండలం జె. కొత్తపల్లి కి చెందిన నూకబోయిన రామ మూర్తి తన అధీనంలో ఉన్న భూమికి ఆన్లైన్ చేసి పట్టాదారు పాస్ బుక్ ఇవ్వాలని అభ్యర్తించారు. కడప చెందిన గాయాజ్ బాషా ఊటుకూరు దగ్గర మా స్థలము ను రైల్వే గేటు కోసం పోయిందని దానికి నష్ట పరిహారం కొరకు విన్నవించారు. దువ్వూరు మండలం కానగూడూరుకు చెందిన పి. ఖాసీంబీ తన ఇంటికి కరెంటు, నీటి వసతి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఎస్డీసీ వెంకటపతి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, డిఆర్డీఏ పిడి రాజ్యలక్ష్మి, డ్వామా పిడి ఆదిశేషా రెడ్డి, మెప్మా పిడి కిరణ్ కుమార్, ఐసీడీఎస్ పిడి శ్రీలక్ష్మి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పుష్ప"గిరి"ప్రదక్షణకు ఆనవాలం

**అద్భుత శిల్ప సౌందర్యం - 11న పుష్పగిరి క్షేత్రంలోగిరి ప్రదక్షణ**

**రచయిత చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్**



వల్లూరు, మేజర్న్యూస్ : పుష్పగిరి మహా పుణ్యక్షేత్రం గిరిప్రదక్షిణకు ఆనవాలంగా నిలుస్తుందని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలోని అద్భుత శిల్ప సౌందర్యానికి మచ్చుతునక అని రచయిత చరిత్రకారుడుబొమ్మి శెట్టి రమేష్ అన్నారు ఈనెల 11వ తేదీన బుధ వారం పుష్పగిరి క్షేత్రంలో జరిగే గిరి ప్రదక్షణకు భక్తులు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు తమిళనాడు రాష్ట్రంలోని అత్యంత ప్రసిద్ధి చెం దిన అరుణాచలంలోని గిరిప్రదక్షిణకు చేయలేని ఎక్కువ ఖర్చు దూరం వెళ్లలేని భక్తులు అతి దగ్గరలో ఉన్న పుష్పగిరి పుణ్యక్షేత్రం గిరిప్రదక్షిణ లో పాల్గొనాలన్నారు పుష్పగిరి సందర్శించి పెన్నా నదిలో పిండ ప్రధానం ముక్తికి మార్గమని సూచించారుఈ క్షేత్రవిశిష్టతను ఇతరులకు తెలియజేసి ఆలయాలను పరిరక్షించాలన్నారు.

# జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర ర్యాలీలు




కడప - మేజర్ న్యూస్ : యోగా పై అవగాహన కల్పించేందుకు జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామపంచాయతీలో ర్యాలీలు నిర్వహించారు. సోమవారం యోగాంధ్ర-2025 మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలోని వివిధ మండలాలు గ్రామాల్లో యోగాపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ నెల 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర 2025 ప్రాముఖ్యతపై రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా జిల్లాలో వివిధ మండలాలు గ్రామాల్లో శిక్షణ తరగతులు నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల్లో ఈ కార్యక్రమాలు జరిగాయి.ప్రజలందరూ యోగా ఆవశ్యకతను తెలుసుకునేలా అవగాహన కల్పించారు. యోగాసనాలు వేయటం వల్ల కలుగు ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. యోగ వల్ల శరీరం దృఢంగా మారడంతో పాటు మానసిక వికాసం వెల్లివిరుస్తుందని ఎన్నో జబ్బులు తగ్గుతాయని నిరంతరం వ్యాయామం చేయడం చాలా మంచిదని యోగా శిక్షకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, యోగా శిక్షకులు, గ్రామ సచివాలయ సిబ్బంది, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నీలో పులివెందుల లెజెండ్ టీం విన్నర్స్

**బహుమతులను అందించిన వైయస్ మనోహర్ రెడ్డి- శశికాంత్ రెడ్డి**



**పులివెందుల, మేజర్న్యూస్ :** పులివెందుల పట్టణంలో నీ వైయస్సార్ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న వైయస్ అభిషేక్ రెడ్డి స్మారక క్రికెట్ పోటీలలో నిర్వహించారు. ఈ క్రికెట్ పోటీలలో పులివెందుల లెజెండ్ టీం విన్నర్స్ గా నిలిచింది, రన్నర్స్ గా వంశీ టీం నిలిచింది, గెలిచిన వారికి మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు డివి శశికాంత్ రెడ్డి లు బహుమతులు అందజేశారు. గెలిచిన వారికి మొదటి బహుమతికి వేల్పుల రాము 60 వేల రూపాయలు, రన్నర్ డివి శశికాంత్ రెడ్డి 30 వేల రూపాయలు, మూడో బహుమతి పదివేల రూపాయలు పార్నపల్లి కిషోర్, నాలుగో బహుమతి 5000 రూపాయలు దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి లు ప్రకటించారు. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్30 వేల రూపాయలు, కౌన్సిలర్ కోడి రమణ 30000 రూపాయలు గ్రౌండ్ మెయింటెనెన్స్ అందజేసినట్టు క్రికెట్ టోర్నీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపు ఓటములు సాధ్యమే అన్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టీం సభ్యులు తదిత రులు పాల్గొన్నారు.

# శ్రీ విద్యా విద్యార్థులకు ప్రతిభా అవార్డులు



**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్:** స్థానిక సూపర్ బజార్ రోడ్డు లోని శ్రీ విద్యా జూనియర్ కళాశాల విద్యార్థులు ఏపీ ప్రభుత్వం అందజేసిన ప్రతిష్టాత్మక ప్రతిభా పురస్కారాలు 2025 కి ఇద్దరు విద్యార్థులు ఎంపికైన విషయం విధితమే. కాగా సోమవారం కడపలోని మాధవీ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతుల మీదుగా గీతాంజలి (ఎంపిసి 991), సఫియా (బైపిసి 990), మెడల్, మెరిట్ అవార్డు, 20,000 నగదు పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ రమణారావు, డైరెక్టర్లు శ్రీకాంత్ కుమార్ రెడ్డి, రామమోహన్, దస్తగిరి అభినందించారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై కేసు నమోదు

**పట్టణ ఇన్స్పెక్టర్ కె. రమణారెడ్డి**



**మైదుకూరు, మేజర్న్యూస్:** మైదుకూరు పట్టణంలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని గుర్తించి ముగ్గురు పైన కేసు నమోదు చేయడమైనదని మైదుకూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. రమణారెడ్డి తెలిపారు. వాహనానికి సంబంధించిన పత్రములు ఆర్సి, ఇన్సూరెన్స్, పొల్యూషన్ మరియు డ్రైవింగ్ లైసెన్సులు బండి వెంట తెచ్చు కోవలేనని అలా లేని పక్షంలో చాలాన విధించి కేసు నమోదు చేసి బండిని సీజ్ చేస్తామని హెచ్చరించారు..అనంతరం బస్టాండ్ ఆవరణంలోని ఎస్ ఆర్ కేఫ్ వద్దగల సి.సి కెమెరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 18 సంవత్సరాల నిండిన యువత ఓటరుగా నమోదు చేయాలి

**ఈఆర్డి నీలమయ్య**



**కమలాపురం, మేజర్న్యూస్:** 18 సంవత్సరాల నెల ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించాలని కమలాపురం ఈఆర్డీ నీలమయ్య తెలిపారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండిన యువతి యువకులను ఓటరుగా నమోదు చేయాల్సిన బాధ్యత రెవిన్యూ సిబ్బందిపై ఉందని ఆయన తెలిపారు అన్ని రాజకీయ పార్టీల నాయకుల సహకారంతో తప్పులు లేని ఓటరు జాబితాను సిద్ధం చేస్తామన్నారు. ప్రతి ఓటు కార్డును ఆధార్ తో లింక్ చేయాలన్నారు. వివాహితులైన వారివి. గ్రామాల్లో లేని వారివి, మృతి చెం దిన వారి ఓట్లను తొలగించాలన్నారు. ఇందుకు వారి కుటుంబ సభ్యులతో దరఖాస్తు చేయించి ఓట్లు తొలగించాలన్నారు. ఫారం-6, 7. 7ఎ, 8 ల ద్వారా నమోదు, తొలగింపులు, చిరునామా మార్పులు, చేర్పులు, తదితరవి తప్పని సరిగా అప్డేట్ చేయాలన్నారు. ఆధార్ లింక్ చేస్తే డూప్లికేట్ ఓట్లు తొలగించవచ్చన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కొత్త ఓటరు జాబితాను రూపొందించడానికి ప్రతి పార్టీ నాయ కుల సహకారం అవసరం అన్నారు. తాము రూపొందించిన ఓటరు జాబితా ఆధారంగా స్థానిక సంస్థలకు వార్డు వైజ్ డివైడ్ చేసేదానికి అవకాశం ఉంటుందన్నారు. రెవెన్యూ సిబ్బంది ఓటు నమోదు, తొలగింపు తదితర వాటికి వస్తున్న ఫిర్యాదులను పరిశీలించి తక్షణం అప్డేట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల తహశీల్దార్లు శివరామిరెడ్డి, నాగేశ్వరరావు, లక్ష్మమ్మ, లక్ష్మీదేవి, సరస్వతి వివిధ పార్టీ నాయకులు దివాకర్ రెడ్డి,నాగేశ్వరరావు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# రామాంజనేయులు అంత్యక్రియలకు రూ. 25 వేలు ఆర్థిక సహాయం



**పోరుమామిళ్ల, మేజర్న్యూస్ :** ఆదివారం గుండెపోటుతో మరణించిన పోరుమామిళ్ల మండలం వెంకటాపురం ఫారెస్ట్ బీట్ అధికారి రామాంజనేయులు అంత్యక్రియలకు ప్రభుత్వం తరఫున 25 వేల రూపాయలు పోరుమామిళ్ల రేంజ్ అధికారి రఘునాథ రెడ్డి మరియు వారి సిబ్బందితో కలిసి రామాంజనేయులు సతీమణి రామసుబ్బమ్మకు అందజేశారు. కడప డిఎఫ్ఓ వినీత్ కుమార్ ఐఎఫ్ఎస్ మాట్లాడి ప్రభుత్వ ఉద్యోగం, ప్రభుత్వం నుండి రావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఆ కుటుంబానికి ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని రేంజ్ అధికారి తెలిపారు. సెక్షన్ అధికారి రమణ, బీట్ అధికారులు కరుణాకర్, కిషోర్, వెంకటేష్, హసన్ భాష, మల్లికార్జునుడు పాల్గొన్నారు.

# వరి సాగులో ఆరుతడి పద్ధతిపై శిక్షణ

**కడప ప్రతినిధి - మేజర్న్యూస్:** వైఎస్ఆర్ కడప జిల్లా ప్రకృతి వ్యవసాయ కార్యాలయంలో సోమవారం అంతర్రాష్ట్రీయ వరి పరిశోధన కోర్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్కు వరిలో ఆరుతడి పద్ధతి పై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వరి సాగులో నీటి పొదుపు, పర్యావరణ పరిరక్షణ మరియు మెరుగైన దిగుబడుల కోసంఆరుతడి పద్ధతి చాలా అవసరమని వివరించారు. కోర్ ప్రాజెక్టు నిపుణులు ఈ పద్ధతిని ఎలా పాటించాలి పాటించాల్సిన జాగ్రత్తలు ఏంటి అనే విషయాలపై సుదీర్ఘంగా వివరించారు. తర్వాత ప్రాక్టికల్ డెమో నిర్వహించి ప్రత్యక్షంగా చూపించడం జరిగింది. ఈ పద్ధతిలో30 శాతం వరకు సాగునీరు ఆదా అవుతుందని పంట మంచి రీతిలో ఎదుగుతుందని 50 శాతం వరకు మీథేన్ వాయువు విడుదలను తగ్గించవచ్చని తెలిపారు. అంతేకాక తెగుళ్లుపురుగుల ప్రభావం తగ్గుతుందని సాంప్రదాయ పద్ధతులతో సమానమైన లేదా మెరుగైన దిగుబడి పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్డీపీఎం వసంతకుమారి, అంకిత, పవన్, అంతర్జాతీయ రైస్ రిసర్చ్ ఇన్స్టిట్యూట్ ప్రతినిధులు అఖిల్ ప్రిన్స్ మరియు డిపిఎంయు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యమ త్యాగధనుల నుండి నేటి తరం స్ఫూర్తి పొందాలి

## ఎస్‌టియు కడప జిల్లా శాఖ



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ఉపాధ్యాయ ఉద్యమ పోరాటంలో ఆనాటి త్యాగధనుల నుండి నేటి తరం స్ఫూర్తి పొందాలని ఎస్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వీణ విజయరామరాజు ఎస్టియు భవన్ కడప నందు కడప జిల్లా అధ్యక్షుడు ఇలియాస్ భాష అధ్యక్షతన 79 సంవత్సరాల ఆవిర్భావ వేడుకలలో ఎస్‌టియు జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి, వీణా విజయరామరాజు ముఖ్దుం మొహిద్దిన్‌కు ఘనంగా నివాళులు అర్పించారు, ఆవిర్భావ వేడుకలలో పాల్గొన్న జిల్లా నాయకులను ఉద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి మాట్లాడుతూ ఏడు దశాబ్దాల ఉపాధ్యాయ ఉద్యమ కాలంలో స్వర్గీయ వీణా విజయ రామరాజు, ముఖ్దుం మొహిద్దిన్, వి.పి రాఘవాచారి, పెర్నా శ్రీరామ మూర్తి లాంటి నాయకులు ఉద్యమాల ద్వారా ఐదు సంవత్సరాలకు ఒకసారి వేతన సవరణను, ట్రిపుల్ బెనిఫిట్ స్కీ మ్ ద్వారా పెన్షన్, గ్రాట్యుటీ,కమ్యుటేషన్ ,కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డిఏ పొందే సౌకర్యాన్ని అందించారన్నారు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కే సురేష్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలగంగి రెడ్డి మాట్లాడుతూ అప్రెంటిస్ రద్దును, 010 హెడ్ కింద జీతాలను కౌన్సిలింగ్ విధానంలో ఉపాధ్యాయ బదిలీలను ఇలాంటి అనేక సౌకర్యాలు సౌలభ్యాలు ప్రాతినిధ్యాలు ఉద్యమాల ద్వారానే ఆనాటి నాయకులు సాధించారని వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటి నవతరం నాయకులు విద్యారంగం ఉపాధ్యాయ క్షేత్రంలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి నడుం బిగించాలని ఈ సందర్భంగా వారు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ ఆవిర్భావ వేడుకలలో జిల్లా ఆర్థిక కార్యదర్శి రామ్మోహన్, జిల్లానాయకులు షేక్ సాజిత్, షేక్ సాదిక్, నాగేంద్రప్రసాద్, మహబూబ్ బాషా, వెంకట్రామిరెడ్డి, శ్రీనివాసులు, బాలరాజు, కరీముల్లా, కస్తూరి ప్రభాకర్, పాల్గొన్నారుం

# ఆసుపత్రి భవన నిర్మాణానికి నిధులు కేటాయించండి

## బిజెపి నేత గాలి హరిప్రసాద్

## వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి వినతిపత్రం



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ అన్నారు. ఆ మేరకు సోమవారం విజయవాడలోని కలెక్టరేట్‌లో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. దీంతో పాటు ఆసుపత్రి ఉండాల్సిన మౌలిక వసతులు మెరుగు పరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. పూర్తి స్థాయిలో సిబ్బంది నియమించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని విన్నవించారు. స్పందించిన మంత్రి త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో బిజెపి జాతీయ కార్య వర్గ సభ్యులు కె. రామచంద్రారెడ్డి, బిజెవైఎమ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏ. రవి యాదవ్, శివ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో గ్రూపిజానికి తావు లేదు

## 12న వై.ఎస్.షర్మిలా రెడ్డి కడప పర్యటన విజయవంతం చేయండి

## డీసీసీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి

కడప సిటీ మేజర్ న్యూస్ గుజరాత్‌లో ఏఐసీసీ ఆమోదించిన తీర్మానాన్ని ప్రజలకు వివరించడానికి, జిల్లా సమస్యలను తెలుసుకోవడానికి పార్టీ పునర్నిర్మాణ దిశగా చర్యలు తీసుకోవడానికి ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలారెడ్డి కడప పర్యటనను విజయ వంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలుఎన్.డి. విజయ జ్యోతి పిలుపునిచ్చారు. ఈరోజు ఇందిరా భవన్లో జరిగిన విలేకర్ల సమావేశంలో విజయజ్యోతి మాట్లాడుతూ "కాంగ్రెస్ పార్టీ ఎన్నో పోరాటాలను చూసింది. తిరుగుబాటు చేసినవారిని ఎదుర్కొనడంలో కాంగ్రెస్ పార్టీకి అనుభవం ఎక్కువ. పార్టీ లో గ్రూపులు రెండు మాత్రమే ఒకటి పనిచేసే గ్రూపు, రెండోది పని చేయని గ్రూపు. గ్రూపిజాన్ని పార్టీ ఎప్పుడూ ప్రోత్సహించదు," అని స్పష్టం చేశారు. పీసీసీ అధ్యక్షురాలిగా వై.ఎస్.షర్మిలారెడ్డి పార్టీ శ్రేణులను ఒకతాటిపైకి తీసుకురావడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారు. జూన్ 12న మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 గంటల వరకు కడప ఐఎంఎ హాల్లో జరగనున్న పార్టీ వివిధ అంశాలపై సమీక్ష సమావేశాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విజయజ్యోతి పిలుపు నిచ్చారు.



విలేకర్ల సమావేశంలో నియోజకవర్గ కోఆర్డినేటర్లు జమ్మల మడుగు, పొద్దుటూరు, కమలాపురం, పులివెందుల శివమోహన్ రెడ్డి, ఇర్ఫాన్ బాషా, మీగడ అశోక్ రెడ్డి, ధ్రువకుమార్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి అలీ ఖాన్, సిరాజుద్దీన్, గౌస్‌పీర్, సంజయ్ కాంత, రహమతుల్లా ఖాన్, రఫీఖ్ ఖాన్, మూరతోటి విజయకుమార్, సుశీల్‌కుమార్, నీలం, గౌరీ, వెంకటస్వామి, ముబారక్, ముబారక్, రాజశేఖర్‌రెడ్డి, పైరోజ్, మహబూబ్ బాషా, శీలం గంగయ్య, మైనుద్దీన్‌ఖాన్, కమల్‌భాష పాల్గొన్నారు

# రఘునాథ రెడ్డికి పీహెచ్‌డి డాక్టరేట్ ప్రదానం

పులివెందుల మేజర్ న్యూస్ వైయస్సార్ కడపజిల్లా పులివెందులకు చెందిన ఏపీ దివ్యాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డికి అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యా లయం పీహెచ్డీ డాక్టరేట్ ప్రదానం చేయడం జరిగింది. కడప జిల్లాలోని దివ్యాంగుల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై శ్రీకృష్ణదేవరాయ విశ్వ విద్యాలయం, సోషియల్ ఎక్స్ క్లూజివ్ అండ్ ఇంక్లూజివ్ పాలసీ డిపార్ట్మెంట్ రీసెర్చ్ సూపర్వైజర్ ప్రొఫెసర్ కె.వెంకటరెడ్డి పర్యవేక్షణ లో వికలాంగుల స్థితిగతులపై పరిశోధన పత్రాన్ని సమర్పించినందుకు ఆయనకు శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ డాక్టరేట్ పట్టా ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రఘునాథ రెడ్డి మాట్లాడుతూ, మూడు దశాబ్దాలుగా వికలాంగుల సంక్షేమంకోసం కృషి చేస్తున్న తాను, పులివెందుల నియోజక వర్గంలోని దివ్యాంగుల సామాజిక, ఆర్థిక స్థితిగతులు అనే అంశంపై శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలోనే, ఎంఫిల్ కోర్సు పూర్తి చేశానని, తదనంతరం కడపజిల్లా దివ్యాంగుల స్థితిగతులపై పీహెచ్డీ కోర్సు కోసం ఏడు సంవత్సరాల పాటు పరిశోధన కొనసా గించి రీసెర్చ్ పేపర్ సబ్మిట్ చేయడం ద్వారా యూని వర్సిటీ పీహెచ్డీ అవార్డు నోటిపై చేయడం జరిగిందని, యూనివర్సిటీ స్నాతకోత్సవ



సందర్భంగా రాష్ట్రగవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందజేస్తారని, తనపరిశోధన ద్వారా దివ్యాంగుల ఆర్థిక, సామాజిక స్థితిగతులలో సమూల మార్పులు చేసి, వారిజీవితాల్లో వెలుగులు ప్రసాదించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగినచర్యలు తీసుకుంటే, తన సుదీర్ఘపరిశోధనకు, కష్టానికి, తగిన ప్రతిఫలం లభించినట్లని ఈ సందర్భంగా రఘు నాథరెడ్డి పేర్కొన్నారు. తన పరిశోధనకు సంపూర్ణ సహాయసహకారాలు అందజేసిన ప్రొఫెసర్ వెంకటరెడ్డి, డిపార్ట్మెంట్ డైరెక్టర్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. వికలాంగుల నేత రఘు నాథరెడ్డికి డాక్టరేట్ లభించడం పట్ల దివ్యాం గులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ప్రతిభ అవార్డు తీసుకున్న పి. జితేంద్ర, బుక్కే లలిత






దువ్వూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్ స్టార్ అవార్డులను సోమవారంకడపలో జరిగిన కార్యక్రమంలో దువ్వూరు మండలంలోని గుడిపాడు గ్రామం శంకరాచార్య హైస్కూల్ కు చెందిన విద్యార్థి గుడిపాడు గ్రామానికి చెందిన కూలి పని చేసుకునే పిచ్చోళ్ళ సురేష్ కుమారుడు పి. జితేంద్ర, అలాగే దువ్వూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంనకు చెందిన విద్యార్థిని నీలాపురం పంచాయతీలోని సుగాల్ తాండాకు చెందిన కూలి పని చేసుకునే బుక్ సోమ్లా నాయక్ కుమార్తె బుక్కే లలితకు కలెక్టర్ చెరుకూరి శ్రీధర్,ఎస్పీ హర్షవర్ధన్ రాజు చేతుల మీదుగా షైనింగ్ స్టార్ అవార్డ్స్ తోపాటు 20000 చెక్కు తీసుకోవడం జరిగింది. కార్యక్రమంలో శంకరాచార్య హైస్కూల్ కరస్పాండెంట్ ములే రామమోహన్ రెడ్డి, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి మల్లేశ్వరి పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రతిభా అవార్డు ప్రదానం

## విద్యార్థులకు రూ.20 వేల చెక్కు, ప్రశంసాపత్రం

వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రతిభా అవార్డు దక్కింది. పదోతరగతి పరీక్ష ల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విధ్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డులు ప్రకటించింది. సోమవారం కడప నగరంలోని మాధవి కన్వేషన్ హాలులో జరిగిన ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పూనేటి తేజేష్, పడమటింటి కేశవానందు లకు రూ. 20 వేలు చెక్కు, ప్రశంస పత్రాలు, మెడల్స్ ను




ప్రధానం చేశారు. జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డీఇఓ షంషుద్దీన్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ బివిస్ రమణారెడ్డి పాల్గొన్నారు.

## తక్కువ తూకంతో బియ్యం ఇవ్వడంపై కౌన్సిలర్ మండిపాటు



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: తన వార్డులో ఉన్న కార్డుదారులందరికీ రేషన్ బియ్యం తక్కువ తూకాలతో ఇస్తున్నారని వైఎస్ఆర్సిపి కౌన్సిలర్ ఎరికల్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు సోమవారం రెవెన్యూ కార్యాలయం కు కార్డుదారులతో వెళ్లి అక్కడ ఉన్న డీటీ కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు రాజకీయాలతో సంబంధం లేదని మా వార్డుకు సంబంధించిన కార్డుదారులందరికీ వారికి కేటాయించిన బియ్యమును అందివ్వాలని కోరారు. ఒక్కొక్కరికి కార్డుదారుకి సుమారు 3 కేజీల, 4 కేజీల వరకు తక్కువ తూకాలుతో బియ్యం ఇస్తున్నారని అన్నారు .ఇది చాలా దారుణమైన పరిస్థితి అన్నారు. గతంలో ఇంటింటికి బియ్యం ఇచ్చేవారన్నారని ఇప్పుడు డీలర్ల వద్దకే కార్డుదారులు పోవడంతో వారు తక్కువ తూకాలతో బియ్యం ఇస్తున్న తీసుకొని వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. తన వార్డు ప్రజలకు కార్డుదారులకు తక్కువ బియ్యం ఇస్తే ధర్నా చేస్తామన్నారు. ఈ విషయంలో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని ఆయన ఈ సందర్భంగా కోరుతూ డీటీకి వినతిపత్రం అందించారు.

## అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రూ 20 వేలను వెంటనే ఇవ్వాలి



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలి. కౌలు రైతులకు భద్రతను ఇవ్వాలి. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలి జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను, పంట కాలువలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి గుజ్జుల ఈశ్వరయ్య ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం( ఏఐకేఎస్) రాష్ట్ర అధ్యక్షులు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం సంఘం రాష్ట్ర సమితిలు రైతులు, కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పైన జూన్ 9 - 2025న రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్ల దగ్గర, అన్ని మండల రెవెన్యూ కార్యాలయాల దగ్గర ధర్నాలు నిర్వహించి, సమస్యల పైన వినతి పత్రాలు అందించాలని పిలుపునివ్వడం జరిగింది. వైయస్సార్ కడప జిల్లా కలెక్టరేట్ దగ్గర ధర్నా కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య హాజరు కావడం జరిగింది. ధర్నా నిర్వహించి డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు కి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఈశ్వరయ్య నాయకత్వంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం గడిచిపోతున్న రైతులకు పెట్టుబడి సాయం గా ఇస్తామన్న అన్నదాత సుఖీభవ 20వేల రూపాయలను ఇంతవరకు ఒక విడత కూడా ఇవ్వకపోవడం చాలా దుర్మార్గమని, వెంటనే 20వేల రూపాయలను ఖరీఫ్ సాగు ఖర్చులకు గాను రైతులకు అందించాలని, రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టులు హంద్రీ-నీవా, గాలేరు-నగరి పూర్తి చేయకుండా, పూర్తయిన ప్రాజెక్టుల కింద పంట కాలువలు నిర్మించకుండా ఎవరిని మోసం చేయడానికి 80 వేల కోట్లకు పైబడి ఖర్చుతో పోలవరం - బనకచర్ల సాగునీటి ప్రాజెక్టును నిర్మింప చేస్తామని చెబుతున్నారని, ఇది మెగా కృష్ణారెడ్డి లాంటి బడా కాంట్రాక్టర్లకు, కమిషన్లు పుచ్చుకునే రాజకీయ నాయకులకు ఏటీఎం తప్ప మరొకటి కాదని కావున సత్వరమే పెండింగ్ ప్రాజెక్టుల, పంట కాలువల నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన నిధులను మంజూరు చేసి పూర్తిచేసి తరువాత పోలవరం - బనకచర్ల లాంటి అధిక భారంతో కూడుకున్న ప్రాజెక్టుల గురించి ఆలోచన చేయాలని, రాష్ట్రంలో 70 శాతం వ్యవసాయాన్ని కవులు రైతులే చేస్తున్నారని వారికి ఎటువంటి చట్టాలు లేవని, ప్రభుత్వం ఇప్పటికైనా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, బ్యాంకు రుణాలను ఇవ్వాలని, రైతులకు ఇస్తున్న ప్రతి సాయాన్ని కౌలు రైతులకు ఇచ్చినప్పుడే కౌలు రైతులను, వ్యవసాయాన్ని రక్షించుకుంటాం తప్ప మరో విధంగా వ్యవసాయాన్ని రక్షించుకోలేమని, కౌలు రైతుల రక్షణ చట్టాన్ని వెంటనే తీసుకు రావాలని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు ఏమాత్రం రైతులకు లాభదాయకంగా లేవని రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ పది సంవత్సరాలకు పైబడిన పాలనలో రైతులు ఏమాత్రం సంతోషంగా లేరని, అప్పుల బాధలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వరికి పెంచిన మద్దతు ధర 69 రూపాయలు చూస్తా ఉంటే రైతుల పట్ల ఈ కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రమైన ప్రేమ ఉందో అర్థం అవుతా ఉన్నదని, రైతులకు కనీస మద్దతు ధర అందేవిధంగా ఈ కేంద్ర ప్రభుత్వంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒత్తిడి తీసుకురావాలని, రైతుల ప్రయోజనార్థం స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి పరిష్కారానికి తగు చర్యలను చేపట్టవలనని లేని పక్షంలో ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటా లను, ఆందోళనలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

## గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి : ప్రభుత్వ వైద్యాధికారులు




దువ్వూరు, మేజర్ న్యూస్ : దువ్వూరు ప్రాదమిక అరోగ్య కేంద్రం నందు ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం" దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు,డాక్టర్ పి.వికసిత, డాక్టర్ షేక్ రోషిణి, డాక్టర్ హేమలతల ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో, దువ్వూరు మండలం పరిధిలోని అన్ని సచివాలయం పరిధిలోని గ్రామాల నుండి 37మంది గర్భిణీ స్త్రీలు పాల్గొన్నరు. కార్యక్రమంలో 17మంది హైరిస్క్ గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేయడమైనది. గర్భిణీ స్త్రీలు అంద రికి ఆరోగ్య పరీక్షలు, సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది, వారి ఎత్తు, బరువు, హెచ్‌బిగ్రూపింగ్, రక్త పరీక్షలు, యూరిన్, ఆల్బుమిన్, షుగర్ పరీక్షలు చేసినట్లు ల్యాబ్ టెక్నీషియన్ బయన్న తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ రక్తహీనత ఉన్న గర్భిణీ స్త్రీలకు గ్రామాలలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇచ్చే పోషకాలు కలిగిన చిక్కీలు, ప్రోటీన్స్ విటమిన్స్ కలిగిన కోడిగుడ్లు, పాలు, ఖనిజ లవణాలు కాల్షియం కలిగిన రాగి పిండితో తయారు చేసిన రాగి జావా, మొదలైన పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని గర్భిణీ స్త్రీలకు సూచించారు. గర్భిణీలు రోజు తీసుకునే ఆహారంలో ఆకుకూరలు కచ్చితంగా ఆహారం తీసుకోవాలన్నారు. ప్రమాదకర గర్భిణీ స్త్రీలు డాక్టర్ల పర్యవేక్షణలో ఉండాలని తెలిపారు. ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చి కాన్పులు కావాలని సూచించారు. ప్రభుత్వం వారు అందించే ప్రోత్సహకాలు, జనని సురక్ష, ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన, జననీ సురక్ష యోజ న పథకాల ద్వారా ప్రతి గర్భిణీ స్త్రీ లబ్ధి పొందాలని డాక్టర్లు గర్భ వతులను కోరారు. ఈ కార్యక్రమములో స్టాఫ్ ఆల్ సూపెర్వైసర్స్‌స్టాఫ్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పియంఎస్‌యం ద్వారా గర్భిణీలకు ప్రత్యేక చికిత్స



కలసపాడుమేజర్ న్యూస్ : కలసపాడు మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతినెల 9, 10 తేదీలలో గర్భిణీలకు ఉచిత స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కలసపాడు మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్, శైలజ తెలిపారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మాతృత్వ శిశు సంక్షేమ పథకం కింద, ఏర్పాటు చేసిన స్త్రీల ప్రత్యేక స్కానింగ్ పరీక్షలు మొదటిరోజు 25 మందికి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. రెండో రోజు 28 మంది పైగా గర్భిణీలు పరీక్షకు హాజరవుతారని ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. పరీక్షలు చేపించుకున్న గర్భిణీల డ్రై ఫ్రూట్స్ పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారు లు, డాక్టర్ శైలజ డాక్టర్ సాయి తేజ, వైద్యం సిబ్బంది ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో సంబరాలు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక నెహ్రూ రోడ్డులోని టిడిపి కార్యాలయంలో సోమవారం నాయకులు, కార్యకర్తలు, ఆయన అభిమానులు సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి రాజకీయ అరంగ్రేటం చేసి 45 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా ప్రొద్దుటూరు, నక్కలదిన్నే, సంజీవనగర్, నంగునూరుపల్లె గ్రామాల నుండి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డికి పూలమాలలు వేసి దుశ్శాలువతో సత్కరించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నక్కల దీన్నే దానియేలు, జాన్, దావీదు, పూసల ఏసోబు, సంజీవనగర్ యాకోబు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక తాలూకా ఆఫీస్ ప్రాంగణం నందు శ్రీశ్రీ హెూలీస్టిక్ హాస్పిటల్స్ వారి సహకారంతో ప్రొద్దుటూరు పెన్షనర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం కార్యక్రమంలో సోమవారం మాజీ ఎమ్మెల్సీ తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కూడా పలు రకాల పరీక్షలు నిర్వహించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఫించనర్స్ కోసం ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం ఆనందకరమన్నారు. ఇలాంటి కార్యక్రమాల వలన ఫించనర్స్ సుదూర ప్రాంతాలకు వెళ్ళకుండా వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని, అవసరమైతే చికిత్స పొందగలిగే అవకాశం ఉందని వివరించారు. కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దస్తగిరిరెడ్డి, సెక్రెటరీ వెంకటయ్య యాదవ్, ట్రెజరర్ లక్ష్మన్న, అసోసియేట్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి,సభ్యులు గంగరాజు, ఆసుపత్రి సిబ్బంది డాక్టర్ రాజశేఖర్ వర్మ, బిఎల్ఎన్ రెడ్డి, మేనేజర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# యోగపై ప్రజలకు అవగాహన




పెండ్లిమర్రి మేజర్ యోగాంధ్రలో భాగంగా ఈరోజు పెండ్లిమర్రి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో యోగపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పెండ్లిమర్రి పుర వీధుల గుండా జూనియర్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది, సచివాలయ సిబ్బంది ప్రజలతో కలిసి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వ హించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఇందిరా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జగన్మోహన్‌రెడ్డి పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీపతి ఆయాశాఖల సిబ్బంది

# యోగపై ప్రజలకు అవగాహన




ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఎర్రగుంట్ల, చిలంకూరు గ్రామాలలో యోగాంధ్రలో భాగంగా ఎర్రగుంట్ల మెప్మా ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ శేషఫణి, చిలంకూరు గ్రామంలో ఎంపీడీవో వెంకటరమణల ఆధ్వర్యంలో యోగపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా పొదుపు సంఘాల మహిళలు సిఓలు హరిత, వసంత రెడ్డిలు అర్పీలు, చిలంకూర్ సచివాలయ సిబ్బంది ప్రజలు కలిసి సిబ్బంది కలిసి నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుల ఇంటింటి ప్రచారం



సింహాద్రిపురం మేజర్ న్యూస్ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించండి అంటూ తల్లిదండ్రులతో ప్రధానోపాధ్యాయురాలు అరుణ అన్నారు. సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యా యురాలు అరుణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం కామసముద్రం, అంకాలమ్మ గూడూరు గ్రామాలలో సోమవారం ఇంటింటికి తిరుగుతూ అంకాలమ్మ గూడూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించండి పిల్లల భవిష్యత్ కి మేము భరోసా ఇస్తామని విద్యార్థుల తల్లిదండ్రులను కోరుతూ. పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు, విద్యార్థుల పట్ల శ్రద్ధ, సదుపాయాలను తల్లిదండ్రులకు, గ్రామస్తులకు వివరించారు. ప్రచార కార్యక్రమంలో శ్రీదేవి, రాజ మోహన్ రెడ్డి,మల్లేష్, ద్వారకనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## యోగతో శారీరక, మానసిక శ్రేయస్సును పెంపొందించుకోవచ్చు

పులివెందుల,మేజర్ న్యూస్ : యోగ ద్వారానే శారీరక, మానసిక ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించు కోవచ్చునని యోగ గురుజి వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు మున్సిపల్ కమిషనర్ డి రాముడు పులివెందుల పట్టణంలోని 18 వార్డు సచివాలయాల పరిది నందు యోగా మాస్ ర్యాలీ లను నిర్వహించారు. అనంతరం పురపాలక సంఘం కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణా కార్యక్రమం నందు యోగా గురువు వెంకట్రామ్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. అనంతరం యోగ గురుజి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో మనిషి జీవన విధానంలో యోగ చేయడం వల్ల ఒత్తిడిని తగ్గించడానికి మానసిక స్పష్టతను పెంచడానికి తోడ్పడు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# యోగ ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం : ఎంపీడీవో హరికృష్ణ

దువ్వూరు,మేజర్ న్యూస్ : యోగ ద్వారానే శారీరక, మానసిక ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించు కోవచ్చునని దువ్వూరు మండల అభివృద్ధి అధికారి హరికృష్ణతెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యోగాంధ్ర 2025 ప్రచారంలో భాగంగా మండల కేంద్రమైన హరికృష్ణ ఆధ్వర్యంలో యోగాంధ్రపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లా డుతూ యోగా అనేది ఒక వ్యక్తి తన శరీరానికి, మనసుకు మరియు ఆత్మకు సంబంధించిన సమతుల్యతను సాధించడం జరుగుతుందన్నారు. మానసిక, శారీరక ఆనందం పొందడంతో పాటు శారీరక, మానసిక ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించడానికి సహాయపడు తుందన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో మనిషి జీవన విధానంలో యోగ చేయడం వల్ల ఒత్తిడిని తగ్గించడానికి అదేవిధంగా మానసిక స్పష్టతను పెంచడానికి తోడ్పడు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు




సర్పంచ్ దండు చెన్నారాయుడు, ఉపాధి హామీ ఎపిఓ లక్ష్మీనారాయణ, ఆర్ఎంపీ డాక్టర్ తిరుమలరావు, పంచాయతీ సెక్రెటరీలు సత్యనారాయణ,సత్యవాణి, ఉపాధిసిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నారాయణ, భాష్యం విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎద్దు రాహేల్ వీర పోగు రవి డిమాండ్

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ కడప జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను దోపిడు పరమావధిగా వీటిని నెలకొల్పుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎద్దు రాహేల్ వీర పోగు రవి డిమాండ్ ఆరరోపించారు. సోమవారం వారు మాట్లాడుతూ వేలాది ఫీజులు వసూలు చేస్తున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఎస్ఎఫ్ఐగా విద్యా వ్యాపారాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. జూన్ 12న విద్యా సంస్థలు తెరవాల్సి ఉండగా ఒకటో తేదీ నుంచి ప్రవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలు తెరిచి వ్యాపారం చేస్తూ ఉన్నారని పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐగా ఆందోళన చేస్తున్న విద్యాశాఖ పట్టించుకోవడంలేదని చెప్పారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు నిద్రమత్తు వీడి పుస్త కాలు, అధిక ఫీజులు పెంచి విక్రయిస్తున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. గుర్తింపు లేని విద్యాసంస్థల జాబితాను విడుదల చేయాలని పేర్కొన్నారు. ఒక బ్రాంచ్‌కు అనుమతి తీసుకొని పదిబ్రాంచ్‌లు కొనసాగిస్తున్న విద్యాసంస్థలపై పోరాడతామని హెచ్చరించారు. లేనిపక్షంలో




రాబోవు రోజుల్లో ఆందోళన చేపడతామని వారు అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, అజయ్, జిల్లా కమిటీ సభ్యులు అభినయ్, కడప నగర కార్యదర్శి మోహన్, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, సంజయ్, అఖిల్ పాల్గొన్నారు

# ప్రపంచానికి యోగాను పరిచయం చేసింది భారతదేశమే

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: ప్రపంచానికి యోగాను పరిచయం చేసింది భారతదేశమే అని యోగాంధ్ర ర్యాలీలో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. సోమవారం పట్టణ, మండల వ్యాప్తంగా యోగాంధ్ర ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లె పంచాయతీ, గోపవరం పంచాయితీ, తదితర పంచాయితీ లతో పాటు పట్టణంలోని అన్ని ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో అంతర్భాగం చేసుకోవాలని సూచించారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగా సాధన నిరంతర ప్రక్రియ అన్నారు. ప్రపంచ దేశాలకు యోగాను పరిచయం చేసింది భారతదేశమేనన్నారు. ఈ కార్యక్రమంలో గోపవరం పంచాయితీ నుండి చంద్ర మోహన్ రెడ్డి, జి.సి.పుల్లయ్య, కుళ్ళాయిరెడ్డి, సచివాలయ సిబ్బంది, కొత్తపల్లె పంచాయతీ నుండి డిఎల్డీఓ సుబ్రహ్మణ్యం, ఎంపిడీఓ సూర్య నారా యణ,




పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, వార్డ్‌మెంబర్ కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, షాబీర్, ఖాదరబాద్ టిడిపి నాయకులు మీనిగ వెంకట సుబ్బయ్య, జింకా రమణమూర్తి, సచివాలయ సిబ్బంది, పట్టణ పరిధిలో టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో.. అంగన్వాడీ పిలుస్తోంది

## పిల్లలకు ఆట పాటలతో విద్యా బోధన ... ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత

వేంపల్లె మేజర్ న్యూస్: ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత మాట్లాడుతూ ప్రీస్కూల్ పిల్లలకు శారీరకంగా, మానసికంగా ఉల్లాసం కలిగించే విధంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఆట పాటలతో విద్యా బోధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్కూల్ కి వెళ్లేందుకు అలవాటు పడి 1వ తరగతిలో చేరడానికి సంసిద్ధం చేసేందుకు



అంగన్వాడీ కేంద్రాలు ఉపయోగ పడుతాయన్నారు. ప్రస్తుతం కాన్వెంట్ స్కూళ్లు అధిక మొత్తంలో ఫీజలు ఏర్పాటు చేసి ఎక్కువ ఒత్తిడికీ గురి చేస్తున్నారన్నారు. దీంతో మానసిక ఒత్తిడికి పిల్లలు ఇబ్బంది పడాల్సి వస్తోందన్నారు. పిల్లలలో క్రమశిక్షణ, ఒకరితో ఒకరు కలిసి పోవడం, పంచు కోవడం, ఆడు కోవడం, మంచి విషయాలు తెలుసు కోవడం వంటివి అంగన్వాడీ కేంద్రాల ద్వారా నేర్చుకుంటారని వెల్లడించారు. విద్యతో పాటు పిల్లలకు పాలు, గుడ్లు, భోజనం అందించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ స్వర్ణలత, కార్యకర్త శైలజ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ కాశీ విశ్వనాథ స్పటిక శివ లింగానికి ప్రత్యేక పూజలు

### ప్రతి సోమవారం భక్తులకు అన్న ప్రసాద వితరణ కలదు – ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరామన బోయిన మురళి







బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్ పట్టణంలో ని కృష్ణదేవరాయ నగర్ లో వెలసియున్నశ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం నందు స్వామికి వారికి ఎంతో ప్రీతికరమైన రోజు సోమవారం పర్వదినం సందర్భంగా శ్రీ కాశీ విశ్వనాథ స్పటిక శివ లింగానికి వేకువ జాము నుంచి ఆలయ ప్రధాన అర్చకుడు ప్రత్యేకముగా తెప్పించిన నవ నదుల జలాలతో అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం స్వామివారికి రుద్రాభిషేకన్ని వేద పండితుల మంత్రాచారణ నడుమ భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా పూజారి కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి అభిషేక కార్యక్రమాలు తిరిగించేందుకు భక్తులు వేకువ జామున స్వామి వారి పూజాది కార్యక్రమాలు లలో అధికసంఖ్యలో పాల్గొని స్పటిక శివలింగాన్నిదర్శించుకున్నారు. స్వామివారి అభిషేకానందరం వివిధ రకాల పూలను తెప్పించి స్వామివారినిప్రత్యేక పూల ఆలంకరణతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం స్వామి వారినిదర్శించుకున్న భక్తులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ఎక్కడ లేని విధంగా బద్వేల్ పట్టణంలో స్పటిక లింగాన్ని ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ చైర్మన్ రామన బోయిన మురళి నీ అభినందించారు. ఈరోజు ప్రత్యేక ఉభయ దాతలు శ్రీ కాశీ విశ్వేశ్వర సేవా ట్రస్ట్ కమిటీ సభ్యులు వరికూటి నాగరాజు శ్రీమతి రాజేశ్వరి ప్రత్యేక పూజాది కార్యక్రమాలు ఆలయ అర్చకుడు వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రామన బోయినమురళి మాట్లాడుతూ ఎక్కడా లేని విధంగా బద్వేల్ పట్టణంలో శివలింగాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పంతో ముందుకు వెళ్లానని పెద్దల సూచనలతో పట్టణంలో స్పటిక శివలింగాన్ని ఏర్పాటు చేయాలని తెలుపగా వారి సూచనల మేరకు అందరి సూచనల మేరకు సహాయ సహకారములతో సొంతడబ్బులు వేచించి ప్రత్యేకంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాశీ క్షేత్రము నుంచి శ్రీ కాశి విశ్వనాధ స్పటిక శివలింగాన్ని ప్రత్యేకంగా తయారు చేయించి అంగరంగ వైభవంగా పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ నగరలో శివాలయాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి సోమవారం స్పటిక శివలింగానికి ప్రత్యేక పూజలను పూజారి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ మురళీ సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలతో పాటు దర్శించుకున్న భక్తులకు అన్న ప్రసాద వితరణ సునిర్వహిస్తామని వారు ఈరోజు అన్నదాన ప్రసాద వితరణకు సహకరించిన వారు శ్రీ కాశీ విశ్వేశ్వర సేవా ట్రస్ట్ కమిటీ సభ్యులు వరికూటి నాగరాజు, సతీమణి రాజేశ్వరి, కుమారుడు నాగ రిషికేశ్వర్ కుమార్తె నాగ ఉజ్వల, నాగ సర్వేశ్వర్ అన్న ప్రసాద వితరణకు సహకరించారని వారు తెలిపారు. కావున భక్తులు అందరూ తప్పక పాల్గొని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి కృపకు పాత్రులవుదురని కోరుకుంటూ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరామన బోయిన మురళి మరియు ఆలయ కమిటీ సభ్యులు అన్న ప్రసాద వితరణకు సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఫారెస్ట్ బిట్ అధికారికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ



పోరుమామిళ్ల మేజర్ న్యూస్. పోరుమామిళ్ల ఫారెస్టు రేంజి వెంకటా పురం బీటు ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న మేరువ రామాంజ నేయులు ఆదివారం అవసరం నిమిత్తమై ద్విచక్ర వాహనంలో బద్వేలుకు వెళుతుండగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడి కక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుక్కు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి సోమవారం ఆయన స్వగ్రహానికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ సీఎంభాష, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, ఎంపిటిసి ఇషాక్, జిల్లా ప్రచారం విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష, నియోజకవర్గ మైనార్టీసెల్ అధ్యక్షులు పొదిలి మస్తాన్ జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెబ్ కౌన్సిలింగ్ అంగీకరించే ప్రసక్తే లేదు

### ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ఎస్‌జిటిలకు వెబ్ కౌన్సిలింగ్ విధానంలో బదిలీలు నిర్వహించాలనే నిర్ణయాన్ని వెనక్కు తీసుకునే వరకు ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ఆద్వర్యంలో ఉద్యమిస్తూనే ఉంటామని ఐక్య వేదిక నాయకులు రఘునాథరెడ్డి,లక్ష్మి రాజా తెలిపారు. సోమవారం ఉదయం కడప జిల్లా డిఈఓ కార్యాలయం ఎదుట జరిగిన నిరాహార దీక్షలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు నిర్వహిస్తామని ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో ప్రభుత్వం హామీ ఇచ్చి హామీని అమలు పరచకుండా నేడు మోసపూరితంగా వ్యవహరించడం మంచిది కాదని తెలిపారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారితో చర్చలు జరుపుతామని ఉపాధ్యాయ సంఘాలు పట్టుబట్టినప్పటికీ విద్యాశాఖ కమిషనర్ గారు విద్యాశాఖ మంత్రితో చర్చలు జరుపకపోను డిమాండ్లన్నింటిని విద్యాశాఖ మంత్రి అంగీకరించినట్లు కల్లిబొల్లి మాటలు చెప్పి నాటి ఉద్యమాన్ని నీరుగార్చాని తెలిపారు. వెబ్ కౌన్సిలింగ్ పై ఉపాధ్యాయుల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతున్న సందర్భంలో రోజుకు 500 మంది ఉపాధ్యాయులు వెబ్ ఆప్షన్స్ పెట్టుకునే వెసులు బాటు కల్పిస్తామని ప్రభుత్వం తెలుపుతున్నదని దీనిని కూడా పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఒక ఉపాధ్యాయుడు 2500 స్థానాలను వెబ్ ఆప్షన్ ద్వారా ఎంపిక చేసుకోవడం ఎంతో కష్టతరమైన విషయమని ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించి వెంటనే మ్యానువల్ కౌన్సిలింగ్ నిర్వహించేలాగున చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో మంగళవారం రోజు మంగళగిరిలోని రాష్ట్ర విద్యా భవన్ ముట్టడి చేస్తామని తెలిపారు.

## ప్రతిభ అవార్డు తీసుకున్న జి. రిషిత, ఏ. రాకేష్



దువ్వూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్ స్టార్ అవార్డులను సోమవారం కడపలో జరిగిన కార్యక్ర మంలో మండల కేంద్రమైన దువ్వూరులోని శ్రీ షిరిడి సాయి హైస్కూల్‌కు చెందిన విద్యా ర్థులు జి.రిషిత, ఏ. రాకేష్‌ను కలెక్టర్ చెరు కూరి శ్రీధర్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు గ్రాడ్యు యేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి చేతుల మీదుగా షైనింగ్ స్టార్ అవార్డ్స్‌తో పాటు 20000 చెక్కు తీసుకోవడం జరిగింది. కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి హైస్కూల్ కరస్పాండెంట్ చెన్నంశెట్టి లక్ష్మీనరసింహ లోకేష్ పాల్గొన్నారు.

# పులివెందుల సబ్ జైల్లో వైసిపి నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి

### వైసిపి నాయకులపై అక్రమ కేసులు పెడుతున్న కూటమి ప్రభుత్వం



పులివెందుల మేజర్ న్యూస్ వైసీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించేందుకే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ఏడాది కాలం పూర్తయిన ఏ ఒక్క హామీని అమలు చేయడంలో కూటం ప్రభుత్వం ఫలమైందని, కుల, మత, వర్గ పార్టీలక తీతంగా సంక్షేమాన్ని అందించిన ఘనత మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని కమలాపురం వైకాపా ఇన్చార్జ్ రవీం ద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పులి వెందుల లో ఇటీవల కాలంలో అక్రమ కేసులో అరెస్ట్ కాబడిన వైకాపా నాయకులు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ కిషోర్, చంద్రమౌళి, ఖాదర్ బాషా, నాయకులు నూర్‌బాషా రాష్ట అధ్యక్షుడు రసూల్ వైసిపి కార్యకర్తలను పులి వెందుల సబ్ జైలులో కమలాపురం మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి పరామర్శించారు. అనంతరం రవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తయిన హామీలను నెరవేర్చ కుండా వైసీపీ నాయకుల మీద అక్రమ కేసులతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని. వైసిపి కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్న అధికారులు వారి చర్యలకు తగు మూల్యం చెల్లించుకుంటారని, వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు మహానాడు సందర్భంగా తోర ణాలు కట్టిన సందర్భంగా అంతటి మహ నీయుడుకి టిడిపి జెండాలు కట్టడం దారుణమని వైసిపి కార్యకర్తలు కేవలం ఆ తోరణలు తీశారని, అక్రమ కేసులు బనయించడంనేరం అన్నారు. తండ్రి అడుగుజాడలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చుకుంటూ వచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరావతి మహిళలపై కృష్ణంరాజు వ్యాఖ్యలు గర్హనీయం

### అమరావతిని ఫ్రీ జోన్‌గా ప్రకటించాలి

### ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: సాక్షి టీవీ చర్చా వేదికలో విశ్లేషకుడు కృష్ణంరాజు, రాజధాని అమరావతి మహిళలపై అనుచిత, అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం గర్హనీయ మని ఏపి కాంగ్రెస్ కమిటీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. ఈ వ్యాఖ్యలు రాజధాని అమరావతిని కించ పరచడమే కాకుండా మహిళా లోకాన్ని అవమానపర్చడమే అవుతుందన్నారు. ఈ వ్యాఖ్యలను ఉప సంహరించుకుని రాష్ట్ర ప్రజలకు, మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమరావతి ప్రాంతాన్ని ఫ్రీ జోన్‌గా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. విద్యా, ఉద్యోగాల్లో స్థానిక, స్థానికేతరకు సంబంధించి రాష్ట్రాన్ని నాలుగు జోన్‌లుగా విభజించారని, విద్యా–ఉద్యోగాల్లో మిగతా ప్రాంతాలకంటే రాజధాని ప్రాంతంలో అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. రాజధాని అన్ని ప్రాంతాలకు సంబంధించినది కాబట్టి సమాన అవకాశాలు రావాలంటే రాజధాని ప్రాంతాన్ని ఫ్రీ జోన్‌గా ప్రకటించాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

# సుగంధ ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే రుచిని, వైవిధ్యం మరియు నాణ్యతను గుర్తించడానికే దినోత్సవం

## నేడు జాతీయ మూలికలు మరియు సుగంధ ద్రవ్యాల దినోత్సవం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రతి సంవత్సరం జూన్ 10న జాతీయ మూలికలు మరియు సుగంధ ద్రవ్యాల దినోత్సవం జరుపుకుంటారు. ఇది మూలికలు మరియు సుగంధ ద్రవ్యాలను వంటలలో ఉపయోగించడం వల్ల వచ్చే రుచిని, వైవిధ్యం మరియు నాణ్యతను గుర్తించడానికి ఒక పండుగ.

**ఎందుకు జరుపుకుంటారు?**

**రుచిని జరుపుకోవడం:**
ఈ దినోత్సవం మూలికలు మరియు సుగంధ ద్రవ్యాలు వంటలకు ఎలా రుచిని, వైవిధ్యం మరియు నాణ్యతను జోడిస్తాయో గుర్తించడానికి జరుపుకుంటారు.

**ఆరోగ్య ప్రయోజనాలు:**
కొన్ని మూలికలు మరియు సుగంధ ద్రవ్యాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈ దినోత్సవం వాటిని ఉపయోగించడం ద్వారా ఆరోగ్య ప్రయోజనాలు పొందడాన్ని ప్రోత్సహిస్తుంది.

**ప్రపంచ వ్యాపారం:**
సుగంధ ద్రవ్యాల వ్యాపారం ప్రపంచ వ్యాప్తంగా ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఈ దినోత్సవం ఆ వ్యాపారాన్ని మరింతగా ప్రోత్సహిస్తుంది.

**జరుపుకునే విధానం:**
ప్రజలు తమ వంటలలో మూలికలు మరియు సుగంధ ద్రవ్యాలను ఉపయోగించి రుచికరమైన వంటకాలను తయారు చేస్తారు.

**విద్యావిభాగం:**
మూలికలు మరియు సుగంధ ద్రవ్యాల గురించి అవగాహన కల్పిస్తారు.

**సహాయం:**
సుగంధ ద్రవ్యాల ఉత్పత్తికి సహాయం చేయాలనే కార్యక్రమాలు నిర్వహిస్తారు.



**ముఖ్య విషయాలు:**
1. మూలికలు ఆకులు, కాండాలు, పువ్వులు మరియు గింజలు వంటి మొక్కల భాగాలు.
2. సుగంధ ద్రవ్యాలు విత్తనాలు, గింజలు మరియు పండ్లు (సాధారణంగా ఎండినవి) వంటి మొక్కల భాగాలు.
3. సుగంధ ద్రవ్యాలు మరియు మూలికలు వంటలకు రుచిని, రంగును మరియు వైవిధ్యాన్ని ఇస్తాయి.
4. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిదారు మరియు ఎగుమతిదారు.

# ఫారెస్టు బిట్ అధికారికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల ఫారెస్టు రేంజి వెంకటాపురం బీటు ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న మేరువ రామాంజనేయులు ఆదివారం అవసరం నిమిత్తమై ద్విచక్ర వాహనంలో బద్వేలుకు వెళుతుండగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుక్ను ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి సోమవారం ఆయన స్వగ్రహానికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి అధైర్య పడద్దని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సీఎం భాష, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, ఎంపిటిసి ఇషాక్, జిల్లా ప్రచారం విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పొదిలి మస్తాన్ జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాల బాలికలకు ఆధార్ నమోదు సద్వినియోగం చేసుకోండి

## పురపాలక కమిషనర్ రాముడు

**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బాలబాలికలకు ఆధార్ నమోదును సద్వినియోగం చేసుకోవాలని పలు సచివాలయాలలో ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని పులివెందుల పౌరపాలక కమిషనర్ రాముడు పేర్కొన్నారు ఈ సందర్భంగా పత్రిక ముఖంగా తెలియజేస్తూ , భారత దేశంలో ఆధార్ ఒక విశిష్ట గుర్తింపు కార్డుగా ఉన్నది. ఈ ఆధార్ కార్డుతో ప్రజలు అనేక రకాలైన ప్రభుత్వ పథకాలు పొందుచున్నారు. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న ఆధార్ కార్డులు ఇంకా చాలా వరకు బయోమెట్రిక్ అప్డేషన్ మరియు డాక్యుమెంట్స్ అప్డేషన్ పెండింగ్ ఉన్నందున ప్రభుత్వం వారి ఉత్తర్వుల ప్రకారం ఆధార్ స్పెషల్ క్యాంప్స్ టైం షెడ్యూల్ ను 10.06.2025 నుండి 13.06.2025 వరకు మరియు 24.06.2025 నుండి 27.06.2025 వరకు పులివెందుల పురపాలక సంఘ పరిధిలోని నిర్దేశించిన సచివాలయాల నందు సదరు సచివాలయ పరిధిలోని అంగన్వాడి సెంటర్లలోని బాల బాలికలకు ఆధార్ నమోదు నిర్వహించడం జరుగును. 10.06.2025 న ఎస్బీఐ కాలని మరియ చిన్నరంగాపురం సచివాలయంల నందు, 11.06.2025 న రాజీవ్ కాలని మరియు పెద్దకొండప్ప కాలని సచివాలయంల నందు, 12.06.2025 న అంకాళమ్మపేట మరియు ప్రశాంతి నగర్ సచివాలయంల నందు, 13.06.2025న కె.వెలమ వారిపల్లె మరియు భాకరాపురం సచివాలయంల నందు, 24.06.2025 న వెంకటాపురం, నగరిగుట్ట, మరియు శ్రీరాము టెంపుల్ సచివాలయంల నందు, 25.06.2025న గుంత బజార్ మరియు మిస్సమ్మ బంగ్లా సచివాలయంల నందు, 26.06.2025 న బయమ్మతోట మరియు సియోనుపురం సచివాలయంల నందు 27.06.2025 న పెద్దరంగాపురం మరియ ఉలిమెల్ల సచివాలయంల నందు ఆధార్ నమోదు కేంద్రములు నిర్వహించబడును. కావున సదరు ఆధార్ నమోదు కేంద్రాల నందు, ఆధార్ సంబంధిత సేవలను ప్రజలు వినియోగించుకొన వలసినదిగా కోరడమైనది. తెలిపారు.



# అనాధవృద్ధులకు అన్నదానం

## అనాధల పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని అమ్మ అనాథ వృద్ధాశ్రమం, పాత గండి రోడ్డులోని మధర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలోని అనాధవృద్ధులకు అన్నదానం నిర్వహించారు. సోమవారం వేంపల్లెకు చెందిన హెడ్ కానిస్టేబుల్ వివి రమణారెడ్డి తండ్రి పిచ్చిరెడ్డి 10వ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనాథ వృద్దులకు అన్నదానం, పండ్లు-స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి మాట్లాడుతూ అనాథల పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ వీరికి అండగా నిలవాలన్నారు. అలాగే తన తండ్రి వర్ధంతి వేడుకను అనాథల మధ్య నిర్వహించడం సంతోషంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ,విద్యారంగ సంక్షేమమే ఎస్టీయు ధ్యేయం

## ఘనంగా ఎస్టీయు 79 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు – ఎస్టీయు రాష్ట్రనాయకులు పి.రమణారెడ్డి,యు.సుబ్రమణ్యం

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయ,విద్యారంగ సంక్షేమం కోసం ఎన్నో ఉద్యమాలకు సారథ్యం వహించిన ఘనచరిత్ర ఎస్టీయు సొంతమని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి,రాష్ట్ర సిపియస్ కమిటీ కన్వీనర్ సుబ్రమణ్యం పేర్కొన్నారు. సోమవారం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు నిర్వహించిన ఎస్టీయు 79వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా ఎస్టీయు జెండా ఆవిష్కరించడం జరిగినది. తదనంతరం ఉపాధ్యాయ ఉద్యమ పితామహులు స్వర్గీయ వీణా విజయరామ రాజు, మగ్దూం మొహియుద్దీన్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదనంతరం జరిగిన సమావేశంలోవారు మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వమే విద్యారంగం, ఉపాధ్యాయుల పట్ల ఆనాటి ప్రభుత్వ ధోరణికి వ్యతిరేకంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఆవిర్భవించిన సంఘం ఎస్టీయు అని పేర్కొన్నారు. ఎన్నో చారిత్రక ఉద్యమాలకు సారథ్యం వహించి,ముందుండి నడిపించిన సంఘమనీ, ఉపాధ్యాయలోకం ప్రస్తుతం పొందుతున్న సౌలభ్యాల సాధనలో ఎస్టీయు చేసిన కృషి ఎంతైనా కొనియాడదగిన దన్నారు. రీగ్రూపింగ్ పేస్కేల్స్,ఇంక్రిమెంట్లు, డిఎ,హెచ్ఆర్ఎ,ఎఎయస్,పదోన్నతుల సాధనలో ఎస్టీయు ముందుండి నడిపిన పోరాటాలతోనే సాధ్యమైందన్నారు. .ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయ బదిలీల విషయంలో సాక్షాత్తు విద్యాశాఖ కార్యదర్శి సంఘాలతో చర్చలు జరిపే సమయంలో ఎస్జీటీ ఉపాధ్యాయులకు మ్యాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు నిర్వహిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చి, ఇపుడు మాటమార్చి వెబ్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు నిర్వహించేలా అధికారులు ఉపాధ్యాయులపై ఒత్తిడి తేవడం సమంజసం కాదన్నారు.వేలాదిమంది అభిమతానికి అనుగుణంగా మ్యాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలీ జరిపేలా విద్యాశాఖమంత్రి లోకేష్ చొరవ చూపాలన్నారు. లేని పక్షంలో రాష్ట్ర విద్యాభవన్ ముట్టడి తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలరాజు, వాకా చంద్రశేఖర్, నారాయణరెడ్డి, రామక్రిష్ణారెడ్డి,జిల్లా కార్యవర్గసభ్యులు పుల్లారెడ్డి, గురయ్య, శ్రీనివాసులు మండల ప్రధానబాధ్యులు రవీంద్రబాబు,పుల్లయ్య,వెంకటరెడ్డి,జనార్ధన్ రెడ్డి, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.




# ఏడాది కూటమి పాలనలో ఓరిగిందేమి లేదు

## వైఎస్ఆర్సీపి రాష్ట్ర ప్రచార విభాగం సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఓరిగిందేమి లేదని వైఎస్ఆర్సీపి రాష్ట్ర ప్రచార విభాగం సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా ఎద్దేవా చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో లేని పోని హామీలు చెప్పి ప్రజలకు మభ్యపెట్టి మోసగించిందన్నారు. ఒక పెన్షన్ తప్ప మిగతా సూపర్ సిక్స్ హామీలు అమలుకు నోచుకోలేదన్నారు. అంతేకాకుండా ప్రజలపై అదనపు భారం అంటూ విద్యుత్ బిల్లులు పెంచి నడ్డి విరుస్తుందని మండిపడ్డారు. అలాగే రేషన్ బియ్యం డీలర్ ల వద్దే పంపిణీ చేయడం దారుణం అన్నారు. దీంతో చాలా మంది లబ్దిదారులు డీలర్ షాప్‌ల వద్ద పడిగాపులు కావాల్సి వస్తుందని, గతంలో వైకాపా ప్రభుత్వం ఇంటి వద్దకే రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తుండేదని గుర్తు చేశారు. ఆ ఘనత మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిదేనని కొనియాడారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

